క్లుప్తంగా

బాటసారులకు మజ్జిగ పంపిణీ

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం రామవరప్పాడులోని శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని దాతల సహకారంతో కొనసాగిస్తున్నారు. పోతిన వీర నారాయణ జ్ఞాపకార్థం దాతలు వెంకట రమణ, సాయినాథ్, భాగ్యలక్ష్మి, గంగాధర్‌ల సహకారంతో సోమవారం బాటసారులు, ప్రయాణికులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బోయిన భానుప్రదీప్ మాట్లాడుతూ వేసవి కాలం పూర్తైయ్యేవరకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని నిర్వహిస్తామని తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహకరిస్తున్నట్లు తెలిపారు.

సామాజిక సేవలో రాచూరి ఫౌండేషన్



కంకిపాడు: సామాజిక సేవలో రాచూరి ఫౌండేషన్ ముందుండి పనిచేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ రాచూరి చిరంజీవి అన్నారు. కంకిపాడు లాకురోడ్డులో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి ఇల్లు కోల్పోయిన బంగారు అప్పారావు, వరలక్ష్మి కుటుంబానికి 30 సిమెంటు కట్టలను ఫౌండేషన్ ద్వారా సోమవారం వితరణ అందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఆపన్నులకు అండగా ఫౌండేషన్ నిలుస్తోందన్నారు. అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తూ పేదలకు బాసటగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు బాకీ రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత సంభాషణ శిబిరం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థాన వేద పాఠశాల విద్యార్థులకు సోమవారం నుంచి సంస్కృతి సంభాషణ శిబిరం ప్రారంభించారు. పోరంకిలో వేద పాఠశాలలో సంస్కృత భారతి ఈ శిబిరాన్ని నిర్వహిస్తోంది. దుర్గగుడి ఈవో కె.ఎస్.రామరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సంస్కృత భారతి ట్రస్ట్ కార్యదర్శి, సంచాలకులు డాక్టర్ యువీ రమణమూర్తి, సంస్కృత భారతి ఆంధ్ర బాల కేంద్ర ప్రముఖ్ అరుణశ్రీలు ప్రారంభించారు. పది రోజుల పాటు విద్యార్థులకు సంస్కృత భాషపై ప్రాముఖ్యత, ఆవశ్యకత, అమ్మవారి సుప్రభాతం గురించి తెలియజేస్తారని రమణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేద విద్యార్థులకు సంస్కృత పుస్తకాలు, అమ్మవారి సుప్రభాతం పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు షణ్ముఖ శాస్త్రి, ఈఈ ఎల్.రమాదేవి, డీఈ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

పెనమలూరు: యనమలకుదురులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు పెనమవారం అరెస్టు చేశారు. లంబాడీపేటకు చెందిన జటావత్ భాను అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 10 మద్యం సీసాలు, రూ.100 సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఉద్యోగుల్లో వెల్లివిరిసిన ఆనందం



పెనమలూరు: వైద్య ఆరోగ్య శాఖలో చాలాకాలంగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేసిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగుల ఉద్యోగాలు ప్రభుత్వం రెగ్యులర్ చేయటంతో ఉద్యోగస్తుల్లో ఆనందం వెల్లువిరిసింది. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్, ఫిమేల్ కాంట్రాక్టు ఉద్యోగులుగా పెనమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 16 మంది ఉద్యోగులు 2003 సంవత్సరం నుంచి పని చేస్తున్నారు. వారి ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని చాలా సంవత్సరాలుగా మొరపెట్టుకున్నా ప్రభుత్వాలు స్పందించలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగస్తులకు న్యాయం చేసే విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఏప్రిల్ 1వ తేదీ నుంచి కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులుగా హోదా లభించింది. ఎంతో కాలంగా న్యాయం కోసం ఎదురు చూసిన ఉద్యోగులకు రెగ్యులర్ అవ్వటంతో ఆనందంతో సంబరాలు చేసుకున్నారు.

రేపటి నుంచి పింఛన్ల పంపిణీ

పెనమలూరు: ఈ నెల 3వ తేదీ నుంచి తాడిగడప మున్సిపాలిటీలో పింఛన్‌లు పంపిణీ చేపడతామని కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పింఛన్‌దారులకు ప్రభుత్వం రూ.3.90 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 19 వార్డు సచివాలయాల్లో 3వ తేదీ సాయంత్రం 3 గంటల నుంచి పింఛన్‌లు పంపిణీ చేస్తామన్నారు. లబ్ధిదారులు ఆందోళన చెందకుండా పింఛన్‌లు తీసుకోవాలని కోరారు. అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

పింఛన్ అందేది ఎలా..?

లబ్ధిదారుల్లో ఆందోళన



పెనమలూరులో సాంబయ్య అనే దివ్యాంగుడికి పింఛన్ అందిస్తున్న వలంటీరు (ఫైల్)

పెనమలూరు:మండల పరిధిలో పింఛన్ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో వలంటీర్‌లు పింఛన్ పంపిణీ చేయరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి నెలా ఒకటో తేదీన సామాజిక పింఛన్ ఠంచన్‌గా వలంటీర్‌లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు. ఈసీ ఉత్తర్వులతో ఇప్పుడు పింఛన్ సొమ్ము ఇంటికి వచ్చి ఎవరు ఇస్తారని అవ్వాతాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీడీపీకి అనుబంధంగా ఉన్న వ్యక్తులు కొందరు కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తీసుకు వచ్చారని, తమను ఇబ్బందులకు గురి చేయటానికే ఈ పని చేశారని లబ్ధిదారులు మండి పడుతున్నారు. జిల్లాలో పెనమలూరు, తాడిగడప మున్సిపాలిటీల్లో అత్యధికంగా పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ఈ ప్రాంతంలో వార్డు/గ్రామ సచివాలయాలు మొత్తం 30 ఉన్నాయి. మొత్తం పింఛన్ లబ్ధిదారులు 18,791 మంది ఉన్నారు. వీరికి సామాజిక పింఛన్ సొమ్ము రూ 5,64,62,000 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. ఈసీ ఉత్తర్వులతో ఈ సొమ్ము సకాలంలో పంపిణీ చేయటం ఆచరణలో సాధ్యం అయ్యే పరిస్థితి కనబడటంలేదు. పైగా వలంటీర్లు లేకపోతే లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి పింఛన్ ఎవ్వరు పంపిణీ చేస్తారనే ప్రశ్న తలెత్తుతుంది. అధికారులు మాత్రం సచివాలయాల్లోనే పింఛన్ సొమ్ము 3వ తేదీ సాయంత్రం నుంచి పంపిణీ చేస్తామని తెలుపుతున్నారు. వలంటీర్‌లు ఇప్పటికే వారి వద్ద ఉన్న పరికరాలు (డివైజ్‌లు) ఆయా సచివాలయాల పరిధిలో అప్పగించారు.

విధుల నుంచి వైదొలగిన వలంటీర్‌లు...

కాగా మండల పరిధిలో వలంటీర్లు ఇప్పటికే తమ విధుల నుంచి నిష్క్రమించారు. పెనమలూరు మండలం, తాడిగడప మున్సిపాలిటీల్లో మొత్తం వలంటీర్‌లు 829 మంది ఉన్నారు. వారు విధుల నుంచి వెళ్లి పోవటంతో పింఛన్‌ల పంపిణీ సమస్యగా మారింది. 30 సచివాలయాలకు కలిపి ఉన్న సిబ్బంది 258 మంది మాత్రమే. వారికి పింఛన్లు పంపిణీ కొత్త కావటం, వారి సంఖ్య వలంటీర్‌లతో పోల్చితే చాలా తక్కువగా ఉండటంతో సకాలంలో పింఛన్ల పంపిణీ ప్రశ్నార్థకమే. పైగా అవ్వాతాతలు ఆయా సచివాలయాలకు వెళ్లి పింఛన్‌లు తీసుకోవటం నరకం చూపిన పాత పాలకుల రోజులు తిరిగి గుర్తుకు రానున్నాయి. తీవ్ర అనారోగ్యంతో ఉన్న తనకు పింఛను ఎవరిస్తారని పెనమలూరుకు చెందిన ఆవుల సాంబయ్య ప్రశ్నించారు. నడవలేని స్థితిలో ఉన్న తాను సచివాలయానికి వెళ్లి ఏ విధంగా పింఛను తీసుకోగలనని అన్నారు. ప్రతి నెలా వలంటీర్ వచ్చి పింఛను ఇవ్వడం ఎంతో సౌకర్యవంతంగా ఉండేదన్నారు. పేదలను ఇబ్బందుకు గురిజేస్తే సాధించేది ఏంటో ఆలోచించాలి.

ఇంత దారుణమా..?



రాజకీయాల కోసం వృద్ధులను వేధించటం చాలా దారుణం. ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి నెలా వలంటీర్‌లు పింఛన్ ఇస్తున్నారు. ఇప్పుడు వారిని తీసేశారు. నాకు పింఛన్ సొమ్ము ఎలా అందుతుంది. దీనికి కుట్రచేసిన వారు సమాధానం చెప్పాలి. – పీర్ అహమ్మద్,ననత్‌నగర్, కానూరు

ఎంత వరకు న్యాయం



వృద్ధులను ఇబ్బందులు పెట్టి ఏమి సాధించారు. వలంటీర్లు ఏం తప్పు చేశారు. వారు సేవచేయటమే తప్పా..? పేదలంటే ప్రతిపక్ష నేతలకు చాలా చులకనగా ఉంది. ఇది ఎంతవరకు న్యాయం.

– సుబ్బారావమ్మ, కానూరు

మాకు ఇబ్బందే



పింఛన్ విషయంలో తమకు న్యాయం చేయాలి. నడవలేని తాను ఎక్కడికి వెళ్లి పింఛన్ సొమ్ము తీచ్చుకోవాలి. పింఛన్ సొమ్ముతోనే మందు బిల్లలు, ఆహారం తీసుకోవాలి. ఇప్పుడు పింఛన్ అందకపోతే నా ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది.

– బాబురావు, పోరంకి

బాబు కుట్రతోనే పేదలకు తిప్పలు

- పింఛను పంపిణీకి దూరంగా వలంటీర్లు
- పింఛను అందక లబ్ధిదారుల అగచాట్లు
- చంద్రబాబే కారణం అంటూ ఆగ్రహం



'మంచంపై దీనంగా కూర్చున్న ఈ వృద్ధురాలి పేరు మోతే ఎల్లమ్మ. వయస్సు 80 సంవత్సరాలు. తనకు తానుగా ఏ పనీ చేసుకోలేదు. ఆమె కూతుర్లే ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. చంటి పిల్లలా సాకుతున్నారు. ఈమెకు వచ్చే రూ.3 వేలు పింఛనే ఆమె వైద్యానికి ఆసరా. మందులు కోసం నెలకు రూ.5 వేలు వరకూ ఖర్చు అవుతుంది. ప్రభుత్వం అందించే పింఛనుకు తోడు కొంత సొమ్ము పెట్టి మందులు తెచ్చి సాకుతున్నారు. ప్రతి నెలా ఒకటినే పింఛను వలంటీరు ఇంటికి వచ్చి ఇచ్చేవాడు. కానీ వలంటీర్లు పింఛను పంపిణీకి దూరంగా ఉన్నారు. ఇప్పటి దాకా పింఛను అందలేదు. ఇప్పుడు మందులు కోసం అప్పు తేవాలి. అప్పు ఎవరిస్తారు? అని ప్రశ్నిస్తుంది ఎల్లమ్మ కుటుంబం'.

కంకిపాడు: ఇది ఒక్క ఎల్లమ్మ సమస్యే కాదు. పింఛను తీసుకునే దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, వృత్తిదారులు అనేక మంది ఎదుర్కొంటున్న ప్రధాన అవస్థ. పింఛనుదారుల కష్టాలను కళ్లారా చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీరు వ్యవస్థ తీసుకొచ్చారు. ప్రతి 50 కుటుంబాల యోగక్షేమాలను చూసేలా స్వచ్ఛంద సేవకులను గుర్తించారు. ఆ కుటుంబాలకు రాజకీయాలకు అతీతంగా, పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా నిలిచారు. కరోనా కష్ట కాలంలో సొంత కుటుంబమే పట్టించుకోకున్నా మేమున్నాం అంటూ అండగా నిలిచి తమ సేవాతత్పరతను చాటారు వలంటీర్లు. అలాంటి వలంటీరు వ్యవస్థపై చంద్రబాబు అండ్ టీం విషం కక్కింది. స్వచ్ఛంద సేవకులకు రాజకీయ రంగు పులిమారు. సంక్షేమ పథకాల పంపిణీకి దూరం చేయాలంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయటంతో వలంటీర్లు విధులకు దూరమయ్యారు. దీంతో ప్రతి నెలా ఠంచనుగా అందే పింఛను అందకుండా పోయింది. ప్రతిపక్షాల తీరును చూసి లబ్ధిదారులు మండిపడుతున్నారు.

వలంటీర్లు నిజమైన సేవకులు



మాలాంటి దివ్యాంగులకు వలంటీర్లు అండగా నిలుస్తున్నారు. వాళ్లు ఏ రోజూ రాజకీయ ప్రస్తావన చేయలేదు. ప్రభుత్వం ఏ పథకం అమలు చేస్తుందో, అర్హత ప్రకారం మాకు వివరాలు తెలిపి మా ఇళ్లకు వచ్చి పథకాలు అందించారు. ప్రతినెలా వేకువజామునే ఇంటికి వచ్చి నాకు పింఛను అందించే వారు. కరోనా సమయంలో అండగా నిలిచారు. ప్రభుత్వం ఇచ్చిన వెయ్యి రూపాయలు సాయం ఇంటికి తీసుకొచ్చి ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా మేమున్నాం అని నిలబడ్డారు. సేవ చేస్తున్న వలంటీర్లను ఆపటం వల్ల మాలాంటి దివ్యాంగుల ఉసురు పోసుకున్నారు. సచివాలయానికి వెళ్లి పింఛను తెచ్చుకోవటం మాకు ఇబ్బంది కదా. నిమ్మగడ్డ రమేష్ లాంటి వ్యక్తుల తప్పుడు ఫిర్యాదును పరిగణనలోకి తీసుకోకుండా పింఛను లబ్ధిదారులకు స్వచ్ఛందంగా సేవ చేస్తున్న వలంటీర్లను తిరిగి సేవలు అందించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నా.

– టి.సాంబకుమార్, దివ్యాంగుడు, గండిగుంట

వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర



వృద్ధాప్యం వచ్చాక శరీరం సహకరించదు. ఈ వయస్సులో పింఛను కోసం ఆఫీసుల వద్ద కూర్చోవాలంటే నానా అవస్థ పడే వాళ్లం. కానీ ఈ ప్రభుత్వంలో వలంటీర్లు వచ్చారు. వాళ్లే ఇంటింటికీ వచ్చి నెలలో మొదటి తారీఖునే పింఛను ఇస్తున్నారు. ఈ వ్యవస్థ ద్వారా ఆఫీసుల చుట్టూ తిరిగే బాధలు తప్పాయి. పథకాలను ఇంటికే వచ్చి అందజేస్తున్నారు. సేవలు ఎంతో సమర్థంగా అందిస్తున్నారు. రాజకీయాల ప్రస్తావన ఎక్కడా ఉండటం లేదు. కానీ చంద్రబాబు వలంటీరు వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారు. లేనిపోని ఫిర్యాదులు పెట్టించి వలంటీర్లను ప్రజలకు దూరం చేశాడు. అదే ప్రజలు కనీసం ఇంటిలో ఒక ఓటు అన్నా వేద్దాం అనుకున్న పరిస్థితి నుంచి వేయకుండా వదిలేస్తేనే నయం అనే స్థితి వచ్చింది. పేదలకు ఇబ్బందులు తప్పవనే భావన టీడీపీ నేతల తీరుతో అర్థమవుతుంది. ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలి.

– వీరంకి గంగాధర్‌రావు, మంతెన

నేడు కంకిపాడులో ఇంటింటి ప్రచారం

కంకిపాడు: మండల కేంద్రంలో ఈ నెల 2వ తేదీన ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి జోగి రమేష్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారన్నారు. ఉదయం 8 గంటల నుంచి ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఆస్తి పన్ను వసూళ్లలో తాడిగడప 3వ స్థానం

పెనమలూరు: ఆస్తి పన్నులు వసూళ్లలో తాడిగడప మున్సిపాలిటీకి రాష్ట్రంలో 3వ స్థానం వచ్చిందని కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆస్తి పన్ను 80 శాతం వసూలు చేశామని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరానికి రూ.22,73,46,969 కోట్లు డిమాండ్ ఉందన్నారు. దీనికి గాను రూ.15,79,16,296 వసూలు చేశామని వెల్లడించారు. ఇంకా రూ 6,94,30,673 పన్ను బకాయి వసూలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. సహకరించిన సచివాలయాల, మున్సిపల్ సిబ్బందిని అభినందించారు.

ప్రజలకు అండగా జగనన్న

మంత్రి జోగి రమేష్



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి

పెనమలూరు: రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచి జగనన్న పారదర్శక పాలన అందించారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. తాడిగడప కార్మికనగర్‌లో సోమవారం గడప గడపకు వైఎస్సార్ సీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో జగనన్నను గెలిపించి అధికారం అప్పగించారని తెలిపారు. ప్రజల ఆశలు వమ్ము చేయకుండా జగనన్న ప్రతి క్షణం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. గూడులేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేశామన్నారు. పేదలంటే చంద్రబాబుకు అక్కసుగా ఉందన్నారు. వలంటీర్‌లు ఇళ్లకు వెళ్లి సకాలంలో పింఛన్‌లు పంపిణీ చేస్తుంటే చంద్రబాబు అండ్ కో చూసి ఓర్వలేక పోయారని ఆరోపించారు. కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, టాడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, పెనమలూరు సర్పంచి లింగాల భాస్కరరావు, తాడిగడప పార్టీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, నేతలు మున్నంగి అర్జున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కాకిశ్రీనివాసరావు, మరీదు శివ, వరప్రసాద్, ఖాద్‌బాషా, జిన్నా, ముజీబ్, అద్దేపల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- ఉత్సాహంగా ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ ప్రచారం
- బ్రహ్మరథం పడుతున్న కాలువకట్ట వాసులు
- గడప గడపకూ తిరుగుతూ విస్తృత ప్రచారం

అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, కార్యకర్తలు, అభిమానులు



కాలువకట్ట ప్రాంతంలో మహిళలతో మాట్లాడుతున్న వంశీమోహన్

రామవరప్పాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. విజయవాడరూరల్ మండలం ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు రైవస్ కాలువ కట్ట ప్రాంతాల్లో సోమవారం వల్లభనేని వంశీమోహన్ 3వ రోజు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత మూడు రోజులుగా ఉదయం 7 గంటల నుంచి ప్రచారం ప్రారంభించి రాత్రి 10 గంటల వరకూ ప్రతి గడపకూ వెళ్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో వంశీకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రాష్ట్రానికి సీఎంగా మరల జగనన్న, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా వంశీ ఘన విజయం సాధించాలని మహిళలు మంగళ హారతులిస్తున్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సొంత ఇంటి కల నెరవేరిందని, ఠంచనుగా పింఛన్లు అందుతున్నాయని వృద్ధులు, మహిళలు, ప్రజలు వంశీమోహన్‌కు సంతోషంగా చేబుతున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రెండో ఆలోచన లేకుండా మరల సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని ప్రజలు, మహిళలు ఎలుగెత్తి చేబుతున్నారు.

టీడీపీ కుట్రలను తిప్పికొట్టాలి..

వంశీమోహన్ మాట్లాడుతూ ప్రజా నాయకుడైన జగన్‌ను ఏమీ చేయలేక చంద్రబాబు, జనసేన, బీజేపీలను కలుపుకుని నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఈ కుట్రలను మనమంతా కలిసి తిప్పి కొట్టాలన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో సంక్షేమం చేసి చూపించి జగన్ మాటల నాయకుడు కాదని చేతల నాయకుడిగా నిరూపించారన్నారు. పేద వర్గాలకు అండగా నిలుస్తూ అందిస్తున్న సంక్షేమ పథకాల విషయంలో కూడా చంద్రబాబు అడ్డంకులు సృష్టించినా ఏ మాత్రం వెనకడుగు వేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, తమ రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అఖండ విజయం చేకూరుస్తారన్న నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, గన్నవరం ఎలక్షన్ ఇన్‌చార్జి ఆర్. వెంకటేశ్వరరావు, కోనేరు సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ రూరల్ మండలాధ్యక్షులు శీలం రంగారావు, మాజీ ఎంపీపీ యర్కారెడ్డి నాగిరెడ్డి, ఎనికేపాడు సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, నియోజకవర్గ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ కన్వీనర్లు, సొసైటీ చైర్మన్లు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జీపీఎస్ అమర్చిన వ్యక్తిపై కేసు

పెనమలూరు: విద్యుత్ శాఖ ఉన్నతాధికారి కదలికలపై జీపీఎస్‌ను ఉపయోగించి నిఘా పెట్టిన వ్యవహారం వెలుగు చూడటంతో పోలీసులు వ్యక్తి పై కేసు నమోదు చేశారు. సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం కానూరు డెప్యూటీ ఈఈగా ఎం.పూర్ణచంద్రరావు గత కొద్ది కాలంగా పని చేస్తున్నారు. కాంట్రాక్టు పై ఒక వాహనం అధికార పనులకు ఉపయోగిస్తున్నారు. వాహన కాంట్రాక్టర్‌గా సీహెచ్.అచ్యుతకిరణ్ ఉన్నారు. కాగా పూర్ణచంద్రరావుకు తెలియకుండా వాహనానికి మ్యాప్ మై ఇండియా జీపీఎస్ ట్రాకింగ్‌ను చట్ట విరుద్ధంగా అమర్చారు. ఈఈ కదలికలపై నిఘా ఉండటంతో విధులకు ఆటంకం ఏర్పడసాగింది. దీంతో అనుమానం వచ్చి వాహనాన్ని తనిఖీ చేయగా జీపీఎస్ వ్యవహారం బయటపడింది. ఈ ఘటన పై కాంట్రాక్టర్‌ను సంబంధిత శాఖ వివరణ కోరగా ఆయన స్పందించక పోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

చంద్రబాబు నీచ బుద్ధితో పేదలకు అవస్థలు

నగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నక్కా శ్రీనివాసరావు



కంకిపాడు: చంద్రబాబు నీచబుద్ధి వల్లే నేడు రాష్ట్రంలోని పేదలు అవస్థల పాలవుతున్నారని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు విమర్శించారు. కంకిపాడులో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు మద్దతు సంస్థ ఫిర్యాదుతో ఎన్నికల సంఘం వలంటీర్లను వారి విధుల నుంచి దూరం చేసిందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వలంటీరు వ్యవస్థను తెచ్చిందన్నారు. విద్యార్హతలు ఉన్న, సేవాభావం గల యువతను అధికార యంత్రాంగం ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిందన్నారు. వలంటీర్లు ప్రతి 50 కుటుంబాలకు నిరంతరం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సమర్థంగా అందేలా చేస్తుంటే చంద్రబాబుకు కన్నుకుట్టిందన్నారు. ప్రజలకు మేలు చేసే వ్యవస్థపై చంద్రబాబు తన మద్దతు సంస్థ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించటంతో వలంటీర్లను విధులకు దూరంగా ఉంచాలని ఆదేశించటం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛను లబ్ధిదారులకు పింఛను అందలేదన్నారు. పేదల బతుకులపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వం, వ్యవస్థలపైనే కాకుండా పేదలను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కుట్రపూరిత రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సంక్షేమం అందకుండా చేసి అవరోధకుడిగా చంద్రబాబు తన నిజస్వరూపాన్ని బహిర్గతం చేశారన్నారు. మాయ కూటమికి ప్రజలే గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తిచేశారు.

కార్మికుడి మృతిపై కేసు నమోదు

గన్నవరం: మధ్యప్రదేశ్‌కు చెందిన కార్మికుడు అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన స్థానిక విమానాశ్రయంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం ప్రకారం...ఎయిర్‌పోర్ట్‌లో నూతనంగా నిర్మిస్తున్న టెర్మినల్ పనుల నిమిత్తం కాంట్రాక్ట్ సంస్థ మధ్యప్రదేశ్ రాష్ట్రం సత్నా జిల్లాలోని న్యేనా గ్రామం నుంచి 30 మంది కార్మికులను తీసుకొచ్చింది. వీరిలో సునీల్ కోల్ (35) అనే కార్మికుడు గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునీల్ కోల్ కనిపించకపోవడంతో సహచర కార్మికులు గాలింపు చేపట్టారు. కొత్తగా నిర్మిస్తున్న టెర్మినల్‌కు వెళ్లే దారిలో సుబాబుల్ చెట్టుకు ఉరి వేసుకుని ఉన్న సునీల్‌కోల్‌ను గుర్తించారు. అప్పటికే సునీల్ కోల్ మృతి చెందినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న గన్నవరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పార్టీ గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలి

వైఎస్సార్ సీపీ గన్నవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రామిశెట్టి వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న రామిశెట్టి వెంకటేశ్వరరావు

హనుమాన్‌జంక్షన్ రూరల్:రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, గన్నవరం ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీని మారోమారు గెలిపించుకునేందుకు కార్యకర్తలంతా దృఢసంకల్పంతో కృషి చేయాలని వైఎస్సార్ సీపీ గన్నవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రామిశెట్టి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక విజయవాడరోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బాపులపాడు మండలం కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వరరావు విచ్చేశారు. గ్రామగ్రామాన కార్యకర్తలు ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం కావాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని తెలిపారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులంతా కలిసి సమష్టిగా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కావటం ముమ్మాటికి ఖాయమన్నారు. జేసీఎస్ మండల ఇన్‌ఛార్జి ఆవిర్నేని శేషగిరిరావు, పార్టీ నాయకుడు చెరుకూరి శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పడకల వీర్రాజు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

వృత్తి విద్యా కోర్సులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్రశిక్ష ప్రాజెక్టు జిల్లా బాలికాభివృద్ధి అధికారి హెచ్.అనిత చెప్పారు. బాపులపాడు మండలం కానుమోలులోని జెడ్పీ హైస్కూల్‌ను సోమవారం ఆమె సందర్శించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోర్సులు అమలు చేసేందుకు కానుమోలు జెడ్పీ హైస్కూల్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పాఠశాలకు ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులకు సంబంధించిన సామగ్రిని ఆమె పరిశీలించారు. విద్యార్థులు ఈ వృత్తి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శిక్షణ, ఉపాధి పేరుతో మోసం చేశారని ఆందోళన

గన్నవరం: వీఎఫ్ఎక్స్‌లో శిక్షణ, ఉపాధి పేరుతో హైదరాబాద్‌కు చెందిన కంపెనీ లక్షల రూపాయల్లో డబ్బులు వసూలు చేసి మోసం చేసిందని బాధిత ఉద్యోగులు మండలంలోని కేసరపల్లి హైటెక్ సిటీ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన రోటో మాక్ కంపెనీ వీఎఫ్ఎక్స్ గ్రాఫిక్స్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగాలు కల్పిస్తామనే హామీతో సుమారు 200 మంది రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర చొప్పున ఫీజు చెల్లించి చేరారు. వీరిలో 125 మందికి శిక్షణ అనంతరం నెలకు రూ.10 వేలు జీతం చొప్పున కేసరపల్లి హైటెక్ సిటీలోని హాలీవుడ్ కంపెనీలో గతేడాది జనవరిలో ఉద్యోగాలు కల్పించారు. 2023 ఆగస్టులో కంపెనీ నష్టాల్లో ఉందని వీరందరిని ఉద్యోగాల నుంచి తొలగించారు. తిరిగి 2024 జనవరిలో ఉద్యోగాల్లో తీసుకుంటామని నమ్మబలికారు. వీరి హామీ మేరకు సదరు ఉద్యోగులు గత జనవరి నుంచి హాలీవుడ్ కంపెనీ చుట్టూ తిరుగుతున్నప్పటికీ స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో 30 మంది తొలగించిన ఉద్యోగులు ఆ కంపెనీ వద్ద సోమవారం ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న గన్నవరం సీఐ వరప్రసాద్ అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న యువకులతో చర్చలు జరిపారు. తమను మోసం చేసిన రోటో మాక్, హాలీవుడ్ కంపెనీలపై చర్యలు తీసుకోవడంతో పాటు డబ్బు వెనక్కి ఇప్పించాలని బాధిత ఉద్యోగులు పవన్, సాయివంశీ తదితరులు డిమాండ్ చేశారు.

ప్రకటన

నా క్లయింటున్నా కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, [illegible] డోరు నెం. 15-225/1ఁ [illegible] మొహమ్మద్ హనీఫ్ గారి కుమారుడు షేక్ బాజీ గారి [illegible]
[illegible] 3538/2013, [illegible] 5624/2007, 4504/2011, 5376/2012 [illegible] 17-04-2013న [illegible]
[illegible] 3538/2013, 5624/2007, 4504/2011, 5376/2012 [illegible] (7 రోజులు) [illegible]
[illegible] 217/1ఏ, 1.2.3లో [illegible] 8283ఏ, [illegible] 11920178283ఏ, [illegible] 15-324 [illegible] 97-2ఏ [illegible] 97-2ఏ [illegible] 81-27ఏ [illegible] 800ఏ [illegible] 800ఏ [illegible]

NORI SRIDHAR, M.A., B.L. Advocate & Notary
Suryaraopet, Vijayawada. Cell: 94403 20943